# సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై పటిష్టనిఘా

- 144 కేంద్రాల్లో కట్టుదిట్టమైన భద్రత
- వెబ్‌కాస్టింగ్, వీడియో చిత్రీకరణ
- ప్రతిఒక్కరూ ఓటును వినియోగించుకునేలా చర్యలు

అయిజ, నవంబర్ 8 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాలపై పోలీస్‌శాఖ ప్రత్యేక నిఘా పెట్టింది. అలం పుర్ నియోజక వర్గంలో 7 మండలాల్లో 290 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అందులో 144 కేంద్రాలను సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి, పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుం టున్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాకు చేరుకున్న కేంద్ర భద్రతా బలగాలతో ఎస్పీ రితిరాజ్ ఆదేశాల మేరకు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహిస్తు న్నారు. ఎన్నికలు ప్రశాంత వాతావర ణంలో నిర్వహిం చేదుకు కేంద్ర ఎన్నికల కమిషన్ కేంద్ర బల గాలను మోహరిం చింది. ఎన్నికల దృష్ట్యా రౌడీషీటర్లు, పాత నేరస్తులను బైండోవర్ చేశారు. ఓటర్లు ఓటు హక్కును స్వేచ్ఛగా విని యోగిం చుకునేం దుకు పటిష్టమైన బందోబస్త్ నిర్వహిస్తు న్నారు. శాంతి భద్రతలకు విఘాతం కలి గించే వారి పట్ల పోలీస్‌శాఖ ప్రత్యేక దృష్టి కేంద్రీక రించింది. ఎన్నికలు సజావుగా నిర్వ హిం చేదుకు ప్రతిఒక్కరూ సహకరిం చా లని పోలీసులు సూచిస్తున్నారు. ఎన్నికల నియమా వళిని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకునేందుకు పోలీస్ యంత్రాంగం సిద్ధ మవుతోంది. నియోజక వర్గంలోని అలం పూర్, ఉండవెల్లి, మానవపాడు, అయిజ, ఇటిక్యాల, రాజోళి, వడ్డేపల్లి, ఎర్రవల్లి మండలా ల్లోని గ్రామాలపై పోలీస్ యంత్రాంగం నిఘాను పెంచింది.



అయిజ : మేడికొండలోని పోలింగ్ కేంద్రం

**వెబ్ కాస్టింగ్, వీడియో చిత్రీకరణ..**

నియో జకవర్గం లోని 290 పోలింగ్ కేంద్రాల్లో ఎన్నికల కమిషన్ వెబ్ కాస్టింగ్ నిర్వహించనుంది. అలాగే సమస్యాత్మక కేంద్రాల్లో పత్యేకంగా పోలీస్‌శాఖ వీడియో చిత్రీకరణకు చర్యలు తీసుకుంటున్నారు.

### సజావుగా ఎన్నికల నిర్వహణ ..



అసెంబ్లీ ఎన్నికలు సజావుగా నిర్వహిం చే దుకు పటిష్టమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నాం. ఎస్పీ రితిరాజ్ ఆదేశాల మేరకు శాంతినగర్ సర్కిల్ పరిధిలోని అయిజ, వడ్డేపల్లి, రాజోళి మం డలా ల్లోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై ప్రత్యేక నిఘా ఉంచాం. రౌడీషీటర్లు, పాత నేరస్తులను బైండోవర్ చేశాం. ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే ఎంతటివారైనా కఠిన చర్యలు తీసుకుంటాం. సర్కిల్ పరిధిలోని పోలీసు యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉంటున్నారు.

**- శివశంకర్ గౌడ్,**
**సీఐ శాంతినగర్**

## పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం



పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జిల్లా అధికారి పుష్పమ్మ

ఉండవెల్లి, నవంబర్ 8 : మండలంలోని ఉండవెల్లి గ్రామ శివారు 44వ జాతీయ రహదారి వరసిద్ధి వినా యక జిన్నింగ్ మిల్లులో మార్కెటింగ్ శాఖ జిల్లా అధికారి పుష్పమ్మ అధ్వర్యంలో బుధవారం పత్తి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా పుష్పమ్మ మాట్లాడుతూ ప్రతిరైతు పత్తి కొనుగోలు కేంద్రం లోనేపత్తిని విక్ర యించి దళారీ వ్యవస్థ లేకుండా చూసుకో వాల న్నారు. విధిగా పొలం పాస్‌బుక్, ఆధార్ కార్డు, బ్యాంక్‌బుక్ జిరాక్స్ కాపీలను తీసుకొని అలం పుర్ చౌర స్తాలోని వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో పేరు నమోదు చేసుకుని టోకెన్ వారీగా జిన్నింగ్ మిల్లుకు తీసుకురా వాల న్నారు. 8 శాతం తేమ ఉన్న క్వింటా పత్తికి రూ.7020 మద్దతు ధరగా నిర్ణయించా మన్నారు. కావున రైతులు పత్తి కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆమె పేర్కొన్నారు. కార్యక్రమంలో మార్కెట్‌యార్డు కార్యదర్శులు ఎల్లస్వామి, నర్సింహులు, అసిస్టెంట్ కార్యదర్శి శ్రీని వాస్, రైతులు పాల్గొన్నారు.

## బాలికల సంరక్షణ అందరి బాధ్యత



బాలికలకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై నరేశ్‌కుమార్

అయిజ, నవంబర్ 8 : బాలికల సంరక్షణ అందరి బాధ్యతని ఎస్సై నరేశ్‌కుమార్ పేర్కొన్నారు. బుధవారం పట్టణం లోని బాలికోన్నత పాఠశాలలో బాలల సంరక్షణపై అవగా హన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. బాలికల పరిరక్షణకు ప్రత్యేక చట్టాలు న్నాయన్నారు. ఆడపిల్లలపై వివక్ష చూపరా దని, బాల్యం పిల్లల హక్కు అన్నారు. పిల్లలు స్వేచ్ఛాయుత వాతావర ణంలో పెర గాలని, చిన్న వయసులో పెండ్లి చేయడం చట్టరీత్యా నేర మన్నారు. సామా జిక మాధ్యమాలపై బాలికలు అప్రమత్తంగా ఉండాల న్నారు. ఎలాంటి సమాచారమైన వెంటనే 100 లేదా 1098కు ఫోన్ చేయాలని సూచించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎం బేబికళ, బాలల పరిరక్షణ విభాగం ప్రకాశ్, సురేశ్,ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

## జీవాలకు పీపీఆర్ వ్యాక్సిన్

అయిజ, నవంబర్ 8 : జీవాల్లో రోగ నిరోధక శక్తి పెంచేందుకు పీపీఆర్ వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలని పశువైద్యాధికారి స్వరూపరాణి యజమానులను కోరారు. బుధవారం మండలంలోని అయిజ, మూగోనిపల్లి గ్రామాల్లో జీవాలకు పీపీఆర్ వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ.. జీవాలకు పారుడురోగం రాకుండా ప్రభుత్వం ఉచితంగా వ్యాక్సిన్ అందజేస్తుందని ఆమె తెలిపారు. నలుగురు యజమానులకు చెందిన 1,954 మేకలు, గొర్రెలకు పీపీఆర్ వ్యాక్సిన్ వేసినట్లు డాక్టర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



అయిజలో జీవాలకు పీపీఆర్ వ్యాక్సిన్ వేస్తున్న పశువైద్య సిబ్బంది

# ఆర్డీఎస్ ఆనకట్టకు పోటెత్తిన వరద

- ఇన్‌ఫ్లో 9,310 క్యూసెక్కులు
- అవుట్‌ఫ్లో 9,310 క్యూసెక్కులు

అయిజ, నవంబర్ 8 : కర్ణాటక లోని ఆర్డీఎస్ (రాజోళి బండ డైవర్సన్ స్కీం) ఆనకట్టకు వరద పోటెత్తుతున్నది. ఐదు రోజులుగా ఏపీ, కర్ణాటక ప్రాంతాల్లో కురుస్తున్న వానలకు ఆర్డీఎస్ ఆనకట్టకు వరద కొనసాగుతోంది. బుధవారం 9,310 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో ఉండగా, ఆనకట్టపై నుంచి దిగువన ఉన్న సుంకేసుల బ్యారేజీకి 8,800 క్యూసెక్కులు చేరు తున్నాయి. ఆర్డీఎస్ ప్రధానకాల్వకు 510 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం ఆర్డీఎస్ ఆనకట్టలో 9 అడుగుల మేర నీటి మట్టం ఉన్నట్లు ఈఈ విజయ్‌కుమా ర్‌రెడ్డి తెలిపారు. నీటి వాటాలో భాగంగా 2.230 టీఎం సీల నీటిని ఈ నెల 28 వరకు తుంగభద్ర డ్యాం నుంచి విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రధాన కాల్వ ద్వారా వస్తున్న నీటిని వానా కాలంలో సాగు చేసిన పంటలకు అందిస్తుం డటంతో పాటు పులికల్, చిన్న తాండ్రపాడు చెరువులను నింపుతున్నట్లు వెల్ల డిం చారు. సుంకేసుల బ్యారేజీ నీటి మట్టం 290 ఎఫ్‌ఆర్‌ఎల్‌కు చేరగానే తుమ్మిళ్ల ఎత్తిపో తల పథకం పంపును పునఃప్రారంభిం చేందుకు సిద్ధంగా ఉన్నట్లు ఈఈ తెలిపారు.

**టీబీ డ్యాంలో ..**

కర్ణాటకలోని టీబీ డ్యాంకు ఇన్‌ఫ్లో నిల్ నమో దు కాగా, అవుట్‌ఫ్లో 10,060 క్యూసెక్కులు ఉంది. 105.788 టీఎంసీల పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం కలిగిన డ్యాంలో ప్రస్తుతం 26.379 టీఎం సీల నీటి నిల్వ ఉంది. 1633 అడుగుల గరిష్ఠ నీటి మట్టానికి ప్రస్తుతం 1603.49 అడుగుల నీటి మట్టం ఉన్నట్లు డ్యాం సెక్షన్ అధికారి రాఘవేంద్ర తెలిపారు.



కర్ణాటకలోని ఆర్డీఎస్ ఆనకట్టపై పారుతున్న వరద

## అలంపూర్‌లో 5 నామినేషన్లు

అలం పుర్, నవంబర్ 8 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బుధవారం నామినేషన్ల స్వీకరణ కార్యాలయంలో 5 నామినేషన్ పత్రాలు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి చంద్రకళ తెలిపారు. కాంగ్రెస్ తర పున చిన్న తాండ్రపాడు గ్రామానికి చెందిన సంపత్‌కుమార్ రెండు నామినేషన్ సెట్లు, ధర్మసమాజ్ పార్టీ తర పున మాన వపాడు మండలం మద్దూరు గ్రామానికి చెందిన లక్ష్మన్న ఒక సెట్, బీజేపీ పార్టీ తరపున అయిజకు చెందిన మాదన్న రెండవసెట్‌ను కార్యాల యంలో సమర్పిం చినట్లు వారు పేర్కొన్నారు. పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా తర పున ఇటిక్యాల మండలం ఉదం డాపురం గ్రామానికి చెందిన పేర పోగుప్రసంగి ఒక సెట్ నామినేషన్ దాఖలు చేసినట్లు ఆమె తెలిపారు.

**గద్వాలలో రెండు నామినేషన్లు దాఖలు**

గద్వాల, నవంబర్ 8 : అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా బుధవారం రెండు నామినేషన్లు దాఖలైనట్లు కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. రిటర్నింగ్ అధికారి అదనపు కలెక్టర్ అపూర్వచౌ హన్ కార్యాల యంలో కాంగ్రెస్ తరపున గద్వాల నియో జక వర్గానికి సరిత నామినేషన్ దాఖలు చేశారు. బీఎస్పీ నుంచి పరు మాల కృష్ణ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు. నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారి పరిశీలించి స్వీకరిం చారు. ఇప్పటివరకు నియో జక వర్గశాసనసభ అభ్యర్థులుగా నలుగురు నామినేషన్లు దాఖలు చేశారు.

## బోధనా ప్రణాళికలను అమలు చేయాలి

గద్వాల టౌన్, నవంబర్ 8 : పాఠశాలల్లో బోధనా ప్రణాళికలను అమలు చేయాలని డీఈవో సిరాజుద్దిన్ సూచించారు. జిల్లా కేంద్రం బాలభవన్‌లో స్కూల్ కాంప్లెక్స్ సమావేశాన్ని నిర్వహించారు. సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. విద్యాశాఖ నుంచి ఆదేశాలను తప్పక అమలుచేయాలని సూచించారు. పాఠశాలలో విద్యా ప్రమాణాలను పెంచే దిశగా ప్రతిఒక్కరూ కృషి చేయాలని చెప్పారు. అనతంరం మహబూబ్‌నగర్ డైట్ సీపీడీ సెల్ విభాగానికి డిప్యూటేషన్‌పై వెళ్తున్న మురళీధర్‌రెడ్డిని ఆయన సన్మానించారు. సమావేశంలో జిల్లాల విద్యాశాఖ సమన్వయ అధికారి ఎస్తేరురాణి, ఎంఎన్‌ఓ నరేశ్, జిల్లా రిసోర్స్ పర్సన్‌లు జయమ్మ, రాఘువేంద్ర, ఆంజనేయులు పాల్గొన్నారు.

## ఓటర్లను చైతన్యం చేయాలి

అయిజ, నవంబర్ 8 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల పరిధిలోని ఓటర్లందరికీ ఓటుహక్కు విని యోగంపై చైతన్యం కల్పించాలని మున్సిపల్ కమిషనర్ నిత్యానంద్ బీఎల్‌వోలను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని మున్సిపల్ సమావేశం హాల్‌లో బీఎల్‌వోలు, వార్డు అధికారులు, మెప్మా ఆర్పీలకు సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రతిపో లింగ్ కేంద్రం పరిధిలో మొదటిసారి ఓటుహక్కు విని యోగిం చుకునే ఓటర్లకు ఓటుహక్కు విని యోగంపై అవగా హన కల్పిం చాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో రంగోళి వంటి కార్యక్ర మాలు నిర్వహిం చాల న్నారు. ఓటర్లు ప్రలో భాలకు లోను కాకుండా స్వేచ్ఛాయుత వాతా వర ణంలో ఓటుహక్కును విని యోగించుకునేలా చూడాల్సిన బాధ్యత బీఎల్‌వోల దేన్నారు. ఈ నెల 30న జర గనున్న ఎన్నికల నిర్వహణకు ప్రతి పోలింగ్ కేంద్రంలో సౌకర్యాల కల్పనకు తగు చర్యలు తీసుకో వాల న్నారు. సమావేశంలో మేనేజర్ రాజేశ్‌కుమార్, సిబ్బంది లక్ష్మన్న, బీఎల్‌వోలు, వార్డు అధికారులు, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.




బీఎల్‌వోల సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ నిత్యానంద్